క్లుప్తంగా

మొక్కలు నాటిన అధికారులు



సిరికొండ : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. సిరికొండ పీహెచ్‌సీలో జెడ్పీటీసీ మాన్‌సింగ్ మొక్కలు నాటారు. ఎఫ్‌ఆర్వో ఎంవి నాయక్, సర్పంచ్ రాజారెడ్డి, ఎస్సై నర్సింలు, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, మెడికల్ ఆఫీసర్ అరవింద్, డిప్యూటీ ఎఫ్‌ఆర్వో గంగారాం, సెక్షన్ ఆఫీసర్ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వర్ధంతి సభ పోస్టర్ల ఆవిష్కరణ

సిరికొండ : హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 26న నిర్వహిస్తున్న ప్రజాపంథా మార్గ నిర్దేశకుడు డీవీ కృష్ణ ప్రథమ వర్ధంతి సభను విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు పి రామకృష్ణ కోరారు. మండలంలోని గడ్కోల్‌లో వర్ధంతి సభ పోస్టర్లను ఆయన సోమవారం ఆవిష్కరించారు.

లోక కల్యాణార్థం మహా చండీయాగం



నిజామాబాద్ సిటీ : లోక కల్యాణార్థం కోసం ప్రతి రెండేళ్లకొకసారి నిర్వహించే మహా చండీయాగం సోమవారం ప్రారంభమైంది. నగరంలోని బస్వాగార్డెన్‌లో వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య మహా చండీయాగంలో తొలిరోజు శివపార్వతుల కల్యాణం ఘ నంగా నిర్వహించారు. మూడురోజుల పాటు అన్నదానం జరుగనుందని పండితుడు సంతోష్‌శర్మ పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వాల క్ష్మీనర్సయ్య దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

సుభాష్‌నగర్: పే రివిజన్ కమిటీ నియమించి జులై నుంచి పెన్షన్ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని, బకాయి పడ్డ డీఏలను వెంటనే విడుదల చేయాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ – రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ ప్రశాంత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

పంచాయతీరాజ్ సంఘటన్ సదస్సుకు జిల్లా నేతలు



ఖలీల్‌వాడి : రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ సదస్సులో జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. సోమవారం సంఘటన్ జాతీయ అధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జవహర్ భవన్‌లో జాతీయ సదస్సు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు, రామర్తి గోపి, రామకృష్ణ, రత్నాకర్, విపుల్ గౌడ్ పాల్గొన్నారు.

దాడి చేశారని ఫిర్యాదు

ఖలీల్‌వాడి : నగరంలోని ఆరో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహ్మద్ సల్మాన్ (34)పై దాడి జరిగినట్లు ఎస్సై సాయికుమార్ గౌడ్ తెలిపారు. నగరంలోని సనత్ నగర్‌లోని ఎన్‌ఆర్ఐ కాలనీ చెందిన మహమ్మద్ సల్మాన్ ఈనెల 19న రాత్రి తన డ్రైవర్ ఆరీఫ్ కలిసి ఇంటికి వెళ్తుండగా బాబా పెట్రోల్ బంక్ ఎన్నారై కాలనీ వద్ద ఖాదర్ కొంతమంది కలిసి సల్మాన్, అతడి డ్రైవర్‌ను కర్రలతో కొట్టి, చంపేస్తామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు.

చికిత్స పొందుతూ ఒకరు మృతి

ఖలీల్ వాడి : నగరంలోని ఆరవ పోలీస్ స్టేషన్ పరిధిలోని నెహ్రూ నగర్‌కు చెందిన బిల్లావర్ ఆంజనేయులు(60) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై సాయికుమార్ గౌడ్ తెలిపారు. ఈనెల 14న మధ్యాహ్నం అశోక్‌సాగర్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనగా గాయాలు కాగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్సై చెప్పారు.

'కొత్త మెనూ అమలు చేయలేం'

నిజామాబాద్ అర్బన్ : కొత్త మెనూ అమలు చేయలేదని, పాతబకాయిలు వెంటనే చెల్లించాలని ఏజెన్సీ కార్మికులు సోమవారం జిల్లా విద్యాశాఖ ఏడీకి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం కార్యదర్శి చక్రపాణి మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తే 15రోజుల్లో బకాయిలు చెల్లిస్తామని చెప్పినా చెల్లించలేదన్నారు.

నీట్ ర్యాంకర్‌కు ఘన సన్మానం

జక్రాన్‌పల్లి : మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి గ్రామానికి చెందిన చెన్న నిత్యశ్రీ నీట్ పరీక్షల్లో 2969 ర్యాంకు సాధించింది. తల్లిదండ్రులు చెన్న రూప శ్రీమాన్ దంపతుల కుమార్తె నిత్యశ్రీ ఆల్ ఇండియా నీట్ పరీక్షల్లో ర్యాంకు సాధించడం పట్ల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిత్యశ్రీని ఘనంగా సన్మానించారు. రూ. 10వేల ప్రోత్సాహకాన్ని అందజేశారు.

ఉత్సాహంగా హరితోత్సవం..



ఇందల్వాయి నర్సరీలో మొక్కకు నీళ్లు పోస్తున్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్



పోలీస్‌పెరేడ్ గ్రౌండ్‌లో మొక్కలను నాటుతున్న డీసీపీ అడ్మిన్ మధుసూదన్‌రావు



మోపాల్‌లో మొక్కలు నాటుతున్న దృశ్యం..

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆయా నియోజకవర్గాల్లో హరిత హారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



జెడ్పీలో మొక్కలకు నీళ్లు పోస్తున్న జెడ్పీ చైర్మన్



కొలిప్యాక్‌లో..



తెయూ క్యాంపస్‌లో..



డిచ్‌పల్లి పీఎస్‌లో..



ధర్పల్లి ప్రభుత్వ పాఠశాలలో..



బెటాలియన్‌లో..



సారంగపూర్ అర్బన్ పార్క్‌లో..



మోపాల్ పోలీస్‌స్టేషన్‌లో..

రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలి..



కేక్ కట్ చేస్తున్న తాహెర్‌బిన్ హందాన్

ఖలీల్‌వాడి : ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీని ప్రధాని చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్‌బిన్ హందాన్, పీసీసీ కార్యదర్శి గడుగు గంగాధర్‌లు అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ భవన్‌లో రాహుల్‌గాంధీ బర్త్‌డే వేడుకల సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నగేష్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముప్పాగంగారెడ్డి, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు వేణురాజ్ ,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతి రెడ్డి రాజారెడ్డి, కేశ మహేష్, మీసాల సుధాకర్ తదితరులున్నారు.

డిచ్‌పల్లి/జక్రాన్‌పల్లి: రాహుల్‌గాంధీ బర్త్‌డే సందర్భంగా ఆయా మండలాల్లో కాంగ్రెస్ నాయకులు సంబురాలు నిర్వహించారు.

మోదీ హయాంలో అవినీతి రహిత పాలన



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీజేవైఎం నాయకులు

సుభాష్‌నగర్ : కేంద్రంలోని మోదీ ప్రభుత్వ హయాంలో 9 ఏళ్ల అవినీతి రహిత పాలనను సాగిస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మహా జన్ సంపర్క్ అభియాన్‌లోభాగంగా బీజేవైఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. వినాయక్‌నగర్‌లోని హనుమాన్ చౌరస్తా నుంచి పులాంగ్, వర్ని రోడ్, తదితర ప్రధాన రోడ్డు గుండా తిరిగి వినాయక్‌నగర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఇన్‌ఛార్జి ఎర్రం సుధీర్, జిల్లా అధ్యక్షుడు సందగిరి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు చిరంజీవి, బంటు ప్రవీణ్, అమందు విజయ్, సాయి కుమార్, భగత్ బంటీ, పల్నాటి కార్తీక్, కిరణ్, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

నియామకం



దండి వెంకట్

ఖలీల్‌వాడి : హైదరాబాద్‌లో ఓంకార్ భవన్ జరిగిన బహుజన లెఫ్ట్ ఫ్రంట్–బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటి రెండు రోజుల పాటు జరిగిన సమావేశాలు జరిగా యి. ఈ సమావేశాల్లో జిల్లాకు చెందిన దండి వెంకట్ రాష్ట్ర కన్వీనర్ గా, రాష్ట్ర కమిటి సభ్యులుగా సబ్బని లత, కాంబ్లీ మధు లు ఎన్నికయ్యారు.

పరామర్శ

మోపాల్ : బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఈగ గంగారెడ్డిని బోధన్ ఎమ్మెల్యే మహ్మద్‌షకీల్, మాజీ ఎమ్మెల్సీ వి.జి.గౌడ్, ఆయా పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు సోమవారం పరామర్శించారు. శనివారం ఈగ గంగారెడ్డి తల్లి గంగవ్వ మృతిచెందిన విషయం తెలిసిందే.

సమస్యలను పరిష్కరిస్తాం..



ఖలీల్‌వాడి : నగరంలోని వెంగల్ రావ్ కాలనీవాసులు సోమవారం మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ దృష్టికి సమస్యలు తీసుకువచ్చారు. కాలనీవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కాలనీల్లో సమస్యలను ఆయనకు ఏకరువు పెట్టగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రాహుల్‌గాంధీ బర్త్‌డే సందర్భంగా ఆయన రక్తదానం చేశారు.

ఒకరి అదృశ్యం

ఖలీల్ వాడి: నగరంలోని ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జీజీహెచ్ నుంచి ఒకరు చికిత్స పొందుతూ పరారైనట్లు ఎస్ హెచ్ వో విజయ్ బాబు తెలిపారు. ఎస్ హెచ్ వో తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. ఈ నెల 13న రాత్రి 7.30 గంటలకు మనపల్లి సుధాకర్ (51) డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం (బి) గ్రామానికి చెందిన సుధాకర్ ప్రభుత్వం ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం వచ్చి అడ్మిట్ అయి ఈనెల 18న మధ్య రాత్రి 2: 30 గంటలకు ఎవరికి చెప్పకుండా వెళ్లి పోయి, ఇంటికి రానందు భార్య అనసూర్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒకటవ టౌన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ హెచ్‌వో చెప్పారు.

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి సన్మానం



సుభాష్‌నగర్ : ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిని టీఎన్‌జీవో నాయకులు సోమవారం చిన్నాపూర్ అర్బన్‌పార్క్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. అంతకుముందు ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీనిచ్చారని టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ తెలిపారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, మాజీ జిల్లా కార్యదర్శి సంగం అమృత్‌కుమార్, చిట్టి నారాయణరెడ్డి ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన

నిజామాబాద్ అర్బన్ : పాలిటెక్నిక్ ప్రవేశాల కోసం విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ సోమవారం కొనసాగింది. స్లాట్ బుక్ చేసుకున్న 326 మంది విద్యార్థుల ధ్రువపత్రాలను అధికారులు పరిశీలించారు. విద్యార్థులు ఈనెల 21 వరకు కళాశాలలను ఎంపిక చేసుకునే అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరామ్ కుమార్ ప్రకటనలో తెలిపారు.

నేడు తెలంగాణ విద్యా దినోత్సవం

నిజామాబాద్ సిటీ: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు(మంగళవారం) నిజామాబాద్ రూరల్ మండలం గుండారం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ విద్యా దినోత్సవం మన ఊరు మన బడి కార్యక్రమం జరుగనుంది.

లయన్స్‌క్లబ్ ఇందూరుకు అవార్డులు



నిజామాబాద్ నాగారం : 2022–2023కు గాను లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ చేసిన సేవా కార్యక్రమాలకు గాను 10 పురస్కారాలు దక్కాయి. వ్యక్తిగత విభాగంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రమేష్ బాబు, విజయానంద్, కోశాధికారి గంగాదాస్ లకు ఉత్తమ పురస్కారాలు దక్కాయి.వీరితో పాటు ఇందూర్ క్లబ్ కు చెందిన లక్ష్మీనారాయణకు బెస్ట్ రీజన్ సెక్రెటరీగా కరిపే రవీందర్ కు బెస్ట్ డిస్ట్రిక్ట్ సెక్రెటరీగా, యాదగిరికి డిస్ట్రిక్ట్ గవర్నర్ అప్రిషియేషన్ పిన్ అవార్డులు దక్కాయి. ఆదివారం రాత్రి అవార్డులను హైదరాబాద్‌లో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గందాని శ్రీనివాస్, తదితరులు అందజేశారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న ఎంపీ ధర్మపురి అర్వింద్

సుభాష్‌నగర్ : దేశంలో తొమ్మిదేళ్ల బీజేపీ పాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టామని , బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీ ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం నగరంలోని వినాయక్‌నగర్‌లోని వినాయక ఫంక్షన్‌హాల్‌లో అర్బన్ నియోజక వర్గ వివిధ మోర్చాల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ పీఎం ఆవాజ్ యోజన, రూ.127 కోట్లతో ఆర్‌వోబీ, ఇతర పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర నిధులను కూడా తన వాటా కింద ప్రచారం చేసుకుంటుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ అధికారమే లక్ష్యంగా అన్ని మోర్చాలు పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వాలక్ష్మీనర్సయ్య, నాయకులు న్యాలంరాజు, లక్ష్మీనారాయణ, స్వామి యాదవ్, పంచరెడ్డి లింగం తదితరులున్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తాం

ఖలీల్‌వాడి : సమస్యలు పరిష్కరించకపోతే పోరాటమే మార్గమని అంగన్‌వాడీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి పేర్కొన్నారు. అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త జీప్ జాతాలో భాగంగా సోమవారం నగరంలోని ధర్నాచౌక్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జయలక్ష్మి మాట్లాడుతూ ఐసీడీఎస్ రక్షణ కోసం, అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ. 26 వేల సాధన కోసం ఇతర సమస్యల సాధనకు పోరాటం చేస్తున్నామన్నారు. రాష్ట్ర కోశాధికారి సునీత, జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ రమేష్ బాబు, సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ తదితరులున్నారు.

ఆర్టీసీలో సంబురాలు



ఖలీల్‌వాడి : టీఎస్‌ఆర్టీసీ లాజిస్టిక్ సర్వీస్ మూడేళ్లయిన సందర్భంగా నగరంలోని నిజామాబాద్–1 ఆర్టీసీ డిపోలో మేనేజర్ ఆనంద్ ఆధ్వర్యంలో సోమవారం కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లాజిస్టిక్ ఇన్‌ఛార్జ్ ఎస్ఎస్ గౌడ్, రీజినల్ మార్కెటింగ్ ఎక్స్‌క్యూటివ్ కాశీరాం, డిపో మార్కెటింగ్ ఎక్స్‌క్యూటివ్ మురళి, సాయికుమార్, కార్గో సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు

కాంట్రాక్టు అధ్యాపకుల మౌన ప్రదర్శన

తెయూ(డిచ్‌పల్లి) : తెయూ క్యాంపస్‌లోని కంప్యూటర్ కళాశాల వద్ద సోమవారం కాంట్రాక్టు అధ్యాపకులు నోటికి నల్లరిబ్బన్ కట్టుకుని మౌన ప్రదర్శన ద్వారా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ స్పందించి తమ జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు.

రాంగ్‌రూట్‌లో వస్తే కేసులే..

ఖలీల్‌వాడి : నగరంలోని నాలుగవ, ఒకటవ, రెండవ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రాంగ్‌రూట్ వాహనాలపై వచ్చిన వారిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నగరంలోని గాంధీవిగ్రహం, రాజీవ్‌గాంధీ విగ్రహం, శివాజీనగర్ చౌరస్తా వద్ద ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు, ఎస్సైలు పూర్ణేశ్వర్, సందీప్, తిరుపతి తనిఖీలు చేసి కేసులు నమోదు చేశారు. ఈ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆరు కేసులు నమోదు అయ్యాయి.

'శ్మశాన వాటిక కబ్జా'



సిరికొండ : మండల కేంద్రంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన శ్మశాన వాటిక స్థలాన్ని పక్కన ఉన్న భూముల యజమానులు కబ్జా చేస్తున్నారని సోమవారం వారు ఆందోళనకు దిగారు. తెలంగాణ చౌరస్తాకు చేరుకొని రాస్తారోకో చేపట్టారు. సర్పంచ్, ఉపసర్పంచ్ అక్కడికి వచ్చి వారికి మద్దతు ఇచ్చారు. తహసీల్దార్ గఫార్‌మియా స్థలాన్ని పరిశీలించి సర్వే చేయిస్తానని హామీ ఇచ్చారు.

స్నేహా సొసైటీలో యోగా డే

నిజామాబాద్ నాగారం : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని స్నేహ సొసైటీ లో జరిగిన యోగా దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు హాజరైనారు. 25 మంది మానసిక వికలాంగ విద్యార్థులు రంగారెడ్డి జిల్లా కానహాలో జరిగే జాతీయ యోగా పోటీలలో పాల్గొనడానికి వెళ్తున్న సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంక్షేమ శాఖ అధికారిణి రసూల్ బీ, వాసవి క్లబ్ సీనియర్ సిటిజెన్ మాజీ అధ్యక్షులు వీరేశం, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, యోగ ఉపాధ్యాయిని వీణ తదితరులుపాల్గొన్నారు.

కాంప్లెక్స్ భవనానికి భూమి పూజ

ధర్పల్లి : మండలంలోని మైలారంలో కాంప్లెక్స్ భవన నిర్మాణానికి ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఎంపీపీ సారిక హనుమంత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. సర్పంచ్ రమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రజలను బీఆర్ఎస్ మోసం చేస్తోంది



డిచ్‌పల్లి : తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ రూరల్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి విమర్శించారు. సోమవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని కేఎన్ఆర్ గార్డెన్స్‌లో మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో టీపీసీ సీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నాగేష్‌రెడ్డి, రాష్ట్ర ఉ పాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్‌తో కలిసి ఆయన మాట్లాడారు. రూరల్‌లో పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. రాహుల్‌గాంధీ బర్త్‌డే సందర్భంగా కేక్ కట్ చేశారు.

రేపు ఆలయాలలో ఆధ్యాత్మిక దినోత్సవాలు

నిజామాబాద్ సిటీ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయాలల్లో ఆధ్యాత్మిక దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

నేడు శ్రీ జగన్నాథ రథయాత్ర

నిజామాబాద్ నాగారం : ఇస్కాన్ నిజామాబాద్ ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవానికి జిల్లాలోని భక్తులు ఇస్కాన్ ద్వారకానగర్, ఖలీల్‌వాడీ అధ్యక్షులు శ్రీమాన్ సిద్ధలబ రామ్‌దాస్ తెలిపారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో రథయాత్రకు సంబంధించి పోస్టర్‌లు ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,000	వెండి (కిలో)	75,700
22 క్యారెట్స్	56,240	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	240
		లైవ్	180
స్కిన్‌లెస్	280	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఫ్లాష్(ఇంగ్లిష్)-2డీ -10.10
	అధిపురుష్(తెలుగు) - 12.50,4.10,7.30,10.50
స్క్రీన్-2	అధిపురుష్(తెలుగు) - 10.30,4.00
	10.45 - ఫ్లాష్(ఇంగ్లిష్)2డీ-10.45
స్క్రీన్-3	అధిపురుష్(తెలుగు)-1.30,7.00, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆది పురుష్(తెలుగు)- 3డీ -8.00, 11.45,3.30,7.15,11.00
స్క్రీన్-2	ఆది పురుష్(తెలుగు) -3డీ-11.00, 2.45,6.30,10.15
స్క్రీన్-3	ఆది పురుష్(తెలుగు)- 2డీ -10.30 2.15,6.00,9.45
స్క్రీన్-4	ది ఫ్లాష్(తెలుగు) -12.45
	ట్రాన్స్‌ఫార్మర్స్(ఇంగ్లిష్)2డీ -3.55
	ది ఫ్లాష్(ఇంగ్లిష్) -6.50,10.00
దేవి	విమానం
నటరాజ్	ఆది పురుష్(హిందీ)
లలితామహల్	ఆది పురుష్(తెలుగు)
విజయ్	ఆది పురుష్(తెలుగు)

సంక్షిప్తం

22న మండల సర్వసభ్య సమావేశం

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మోపాల్ మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 22వ తేదీన ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ లతా కన్నీరాం అధ్యక్షతన ఏర్పాటుచేసినట్లు ఎంపీడీఓ లింగం సోమవారం తెలిపారు.

మహాసభలను జయప్రదం చేయండి

ఖలీల్‌వాడి : ఈనెల 24, 25 తేదీల్లో జహీరాబాద్‌లో జరిగే ఇన్సాఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు.

మూడు సెల్‌ఫోన్ల చోరీ

డిచ్‌పల్లి : మండలంలోని ధర్మారం(బి)లోని మజీద్ కాలనీలో ఆదివారం మూడు సెల్‌ఫోన్లను దుండగులు చోరీ చేసినట్లు బాధితులు సోమవారం తెలిపారు. డిచ్‌పల్లి ఎస్సై గణేష్‌ను సంప్రదించగా తమకు ఫిర్యాదు అందలేదని తెలిపారు.

కొనసాగుతున్న పది సప్లిమెంటరీ పరీక్షలు

నిజామాబాద్‌అర్బన్ : పదోతరగతి సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం కొనసాగాయి. జిల్లా వ్యాప్తంగా 12 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. 1,073 విద్యార్థులకు 941 మంది హాజరయ్యారు. 132 మంది గైర్హాజరయ్యారు.

పొట్టగొట్టే చర్యలను విరమించుకోవాలి

ఖలీల్‌వాడి : మధ్యాహ్న భోజన కార్మికుల పొట్టగొట్టే చర్యలను విరమించుకోవాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ అన్నారు. నగరంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం శంకర్‌భవన్ ఎంఈవో ఆఫీస్ వద్ద ధర్నా చేశారు.

బోధన్ కౌన్సిలర్లపై కేసులు ఉపసంహరించుకోవాలి

డిచ్‌పల్లి : బోధన్ ఎమ్మెల్యే షకీల్‌ను అభివృద్ధి పనులపై ప్రశ్నించిన మున్సిపల్ కౌన్సిలర్లపై పోలీసులు కేసులను ఎత్తివేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్ డిమాండ్ చేశారు. సోమవారం డిచ్‌పల్లి లో మాట్లాడారు.

రుణమాఫీ చేయాలి

ఖలీల్‌వాడి : కేంద్ర ప్రభుత్వం రైతుల పండించిన పంటకు మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని తీసుకురావాలని, కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రూ.లక్ష రుణమాఫీ వెంటనే చేయాలని రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర భూమయ్య డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్, న్యాయవాది ఆల్గోట్ రవీందర్ సహా 152 మందిపై పెట్టిన ఉపా కేసును వెంటనే ఎత్తివేయాలని, సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా నగర కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి ఏవోకు వినతిపత్రంఅందించారు.

డబ్బులు ఇప్పించాలని వినతి

సుభాష్‌నగర్ : ధాన్యం విక్రయించి నెల రోజులు కావస్తున్నా డబ్బులు రాలేవని తాళ్ల రామడుగు రైతు అవుల నర్సయ్య కోరారు. సోమవారం ప్రజావాణికి వచ్చి రద్దు కావడంతో అక్కడ ఏర్పాటు చేసిన బాక్సులో వినతిపత్రం వేశారు.

విత్తనాలు, ఎరువులు అందించాలి

డిచ్‌పల్లి/సిరికొండ : ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున మండలంలోని రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు, రుణాలు అందించేలా కృషి చేయాలని ఏఐకేఎంఎస్ డిచ్‌పల్లి మండల అధ్యక్షుడు దేవస్వామి, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి కారల్‌మార్క్స్ డిమాండ్ చేశారు.

ధ్రువపత్రాల కోసం ఆందోళన

ఇందల్వాయి : బీసీలకు రూ. లక్ష ఆర్థికసాయం కోసం దరఖస్తు గడువు నేటితో ముగుస్తున్నా ఆదాయ, కుల ధ్రువపత్రాలు అందడం లేదంటూ ఇందల్వాయి తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహిళలు సోమవారం ధర్నాకు దిగారు.